www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
శనివారం 12, జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 249 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure



# యూనివర్సిటీల్లో పెత్తనం సహించం

- రోహిత్ వేములను అడ్డుకున్నోళ్లకు అందలం
- రామచందర్‌రావుకు బీజేపీ సారధి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కితే పదవులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు.



# రాజాసింగ్ రాజీనామాకు ఆమోదం

## పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

2

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు.

# ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం


## తప్పుల తడకగా కాళేశ్వరం పీపీపీ

### క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం అందజేత

### మాజీ మంత్రి హరీష్ రావు

వివరాలు 2లో..

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు.





2లో

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

2





2

# రైల్ రోకో వాయిదా

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ఎమ్మెల్సీ కవిత

# బడిబాట సక్సెస్

## ఎక్స్ వేదికగా రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్‌లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో పాటు- వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు' అంటూ సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# ప్రశాంతంగా బోనాలు

- ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
- 13న సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

4



# స్థానిక సమరానికి బీసీలకు 42 శాతం

## హామీ ఇచ్చాం.. నిలబెట్టుకున్నం మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కో వద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళుతున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డు పడొద్దు' అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.



# రాజాసింగ్ రాజీనామాకు ఆమోదం

## పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

# హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా

## పదవి ఆశించి రాజీనామా చేయలేదు

## చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా

## ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం

## తప్పుల తడకగా కాళేశ్వరం పీపీపీ

## క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం అందజేత

## మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్ట్‌లని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్ట్‌లను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి..

# యూనివర్సిటీల్లో పెత్తనం సహించం

## రోహిత్ వేములను అడ్డుకున్నోళ్లకు అందలం

## రామచందర్‌రావుకు బీజేపీ సారథి

## దళితులు, ఆదివాసీలను అణగదొక్కితే పదవులు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు ఢిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- ఆయన వ్యాఖ్యానించారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్





**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.



అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

---------

# రైల్ రోకో వాయిదా

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్

## ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్**

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళు ల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

## నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు

## కవిత ప్రకటనలపై

## పిసిసి చీఫ్ ఎద్దేవా

**హైదరాబాద్,**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

# ఇంటింటా ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం...



**కొండపాక అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతి సెక్రటరీ మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటింటా ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాం నిర్వహించారు సెక్రటరీ మల్లారెడ్డి గారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా నీటిని నిల్వ ఉండే డ్రమ్ములు, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అలాగే పాత టైర్లు, వాడిన కొబ్బరి బోండాలు , ఇతర వాడని డబ్బాలలో నీటిని నిలువ ఉండకుండ చూసుకోవాలని ఎందుకనగా డెంగ్యూ దోమలు తయారయ్యే అవకాశం ఉంటుంది తద్వారా డెంగ్యూ ఇతర వైరల్ ఫీవర్ లు వచ్చే అవకాశం ఉంటుంది అన్నారు ప్రతి ఒక్కరు కూడా తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసి గ్రామపంచాయతీ వాహనంలో వెయ్యాలని, ప్రతి ఒక్కరు కూడా వర్షాకాలం కాబట్టి గోరువెచ్చని నీటిని సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సైలాబ్, కారోబార్ బాల్ నారాయణ, అంగన్వాడి టీచర్లు పద్మ రాధ, సీఏ నాగలక్ష్మి, ఆశ కవిత తదితరులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదల వల్ల ఎన్నో సమస్యలు

## కలెక్టర్ డా, సత్య శారద






**వరంగల్,అక్షిత బ్యూరో:**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధిగా పాల్గొని జనాభా పెరుగుదల వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కొడుకు దొంగల చేతిలో దారుణ హత్య



**యాదాద్రి భువనగిరి:మోత్కూర్, అక్షిత ప్రతినిధి :**

అరుణాచలం గిరి ప్రధాక్షణకు వెళ్లి దొంగల చేత అత్యంత కిరతకంగా హత్య చేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6 వ వార్డ్ ఇందిరానగర్ కాలనికి చెందిన ఎస్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ చిప్పలపల్లి రవీందర్ (రవి) కుమారుడు చిప్పలపల్లి విద్యాసాగర్ (31) భౌతికయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఈ కార్యక్రమంలో గడ్డం నర్సింహా, జిట్ట సాయి కుమార్, దాసరి నవీన్ కుమార్, కొంగరి మల్లేష్, కూరెళ్ల యాకస్వామి రవి, కందుకూరి రామచంద్రు, నకిరేకంటి శ్రీను, కందుకూరి యాదగిరి, జోగు దశరథ, జిట్ట రాములు, దాసరి కనుకయ్య, కందుకూరి యాదగిరి, కొమ్ము సైదులు, రుద్రపెల్లి నర్సింహా, పల్లె నవీన్, జిట్ట బిక్షం, వంగాల యాదగిరి, సిరిపురం నర్సింమ్మ, బుషిపాక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు సహకరించాలి...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రబీ, ఖరీఫ్ 2024.25 సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులు తదితర అంశాల పైన... అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ లతో, రైస్ మిల్లర్ల తో రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు. లేనిచో చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024–25 సీజన్ కు సంబంధించి 91827.554 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 73664.210 మెట్రిక్ టన్నుల బియ్యం, (80.22%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 18163.344 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందనీ... అలాగే రబీ (యాసంగి) 2024–25 సీజన్ కు సంబంధించి 144834.216 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 38135.916 మెట్రిక్ టన్నుల బియ్యం, (26.33%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 106698.300 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. దేవరోప్పుల మండలం మన్నహాడ్ గ్రామానికి చెందిన శ్రీ సాయి రామ్ మోడ్రన్ బిన్నీ రైస్ మిల్ రభి 2022 –23 అలాగే 2023 –24 పంటకు సంబంధించిన 5.67 కోట్ల విలువగల సిఎంఆర్ ను క్లియర్ చేయనందున యజమాని పి చంద్రశేఖర్ రెడ్డి పైన క్రిమినల్ కేసు వేయడం జరిగిందని.. అలాగే రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారం ఆస్తుల జప్తుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండ... రైస్ మిల్లర్ యజమానులు.. సివిల్ సప్లై అధికారులు సమన్వయము గా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. అనంతరం తహసీల్దార్ లతో సమీక్షిస్తూ...కొత్త రేషన్ కార్డు ల జారీ అలాగే పాత రేషన్ కార్డు లలో మార్పులు, చేర్పులు కి సంబందించి ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, నోటిస్ లు ఇచ్చిన దరఖాస్తు లకి సంబందించి వారం లో రెండు రోజులు హియారింగ్స్ పెట్టి భూ సమస్య లను పరిష్కరించాలన్నారు ఎన్ ఎఫ్ బి ఎస్ దరఖాస్తు లకు సంబందించి అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనను వేగవంతం చేయడం వలన ఎన్ ఎఫ్ బి ఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 769 మంది అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపగా.. అందులో 576 మందికి 20,000 చొప్పున 1,15,20,000 రూపాయలు మంజురు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డీవో లు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శరీరం ,మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయం

## డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

### జనాభా నియంత్రణ పై అవగాహన పెంచుకోవాలి




**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో అన్ని గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు వారం రోజుల వ్యవధిలో నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరం ,మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయం అని అన్నారు. తల్లి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలను కనాలని సూచించారు. బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఉండాలని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. చింతలేని కుటుంబం చిన్న కుటుంబమని గుర్తించాలని సూచించారు.. ఎక్కువ మంది పిల్లలు కంటే తల్లికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో వెంకమ్మ, గంగా, మహేష్, ఇందిరా, సుజాత,విజయ, మంజుల,శైలజ,మంగా, పద్మావతి, రాధ, రమాదేవి,ఆశాలు సుజాత, యశోదా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు తెలుకంటి శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం అందించిన... కొడూరి శివకుమార్ గౌడ్....



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జర్నలిస్ట్ తెలుకంటి శ్రీనివాస్ ఇటివల అనారోగ్యంతొ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని... సామాజిక సేవ నేత, బిఆర్ఎస్ నాయకుడు కొడూరి శివకుమార్ గౌడు... రూ.5000/– ఆర్థిక సహాయం... జర్నలిస్టు ఘనమైన వెంకటేష్ గౌడ్ నా దృష్టికి తేవడంతో.. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెలుకంటి మురిళి,ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జర్నలిస్ట్ తెలుకంటి శ్రీనివాస్ కు నా వంతు సహాయం అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబందు సమీతి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రరెడ్డి, ఎంపిటిసిల పోరం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, మాజీ ఎంపిపి భావండ్ల కృష్ణంరాజు, మాజి వైస్ ఎంపిపి అనిల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కర్ణాల వేణుగోపాల్, పాల్గొన్నారు.

# మేము ఏమి చేసిన మమల్ని ఎవరు ఎం చేయలేరులే అనే అహంకారం

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి- ఎస్ఎఫ్ఐ ఐరిస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్ గుర్తింపు ని రద్దు చెయ్యలి

### ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు బోడ వంశీ ఎరుప్పల తరంగ్

### వినతి పత్రలు ఇచ్చిన పాటించుకొని మండల విద్యాధికారి





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఐరీస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్ లో బుక్స్ అమ్ముతున్నారు అని తెలుసుకొని శుక్రవారం రోజు ఆ పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు బోడ వంశీ, ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండ వారికీ నచ్చిన విధంగా స్కూల్ కి సంబందించిన టీచర్లు అక్కడ కుర్చీలు వేసుకొని మరి పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారు.ఇందులో స్కూల్ మానేజ్మెంట్ కూడా కలగజసుకొని తల్లి దండ్రులకు ఫోన్ చేసి మరి వారి ఇష్టను సారంగా, వారికీ నచ్చిన రేట్ లకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అమ్ముతున్నారు.నోట్ బుక్స్ కొంటేనే టెక్స్ట్ బుక్స్ ఇస్తాం అని విద్యార్థుల తల్లిదండ్రులను బయపెడుతున్నారు అని అన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు అధిక పీజు లతో బుక్స్ ఎందుకు అమ్ముతున్నారు ఎవరు ఇచ్చారు పర్మిషన్ మీకు అని అడిగితే వారితో వాగ్వివదానికి దిగిన స్కూల్ సిబ్బంది.అసలు ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారులు ఎం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మండల విద్యాధికారి ఎందుకు మౌనం విడడం లేదో అర్థం కావడం లేదు అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఎప్పటికి అయినా మండల విద్యాధికారి ప్రైవేట్ స్కూల్స్ సందర్శించి ఎక్కడ ఎక్కడ అయితే బుక్స్ అమ్ముతున్నారో అలాంటి స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్,అజయ్, వినయ్, సాయి రామ్, సంతోష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పధకం లో లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు.ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు స్థానిక గ్రామ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన




శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అందని ద్రాక్షలా డిగ్రీ విద్య!

## సంపాదకీయం...

కరోనా అనంతరం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య సవ్యంగా నడుస్తున్నప్పటికి డిగ్రీ విద్యా వ్యవస్థ ఇంకా గాడిలో పడలేదు. నూతన విద్యా విధానం పేరుతో డిగ్రీలో తీసుకొస్తున్న అనేక సంస్కరణలే దీనికి ప్రధాన కారణం. ఈ సంస్కరణల మూలంగా ఉన్నత విద్య చదువుకోవాలనుకునే విద్యార్థులు గందరగోళానికి గురవుతూ డిగ్రీ విద్యకు దూరమవుతున్నారు.



### అడ్మిషన్లలో అలసత్వం

ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు పూర్తిచేసుకొని మూడు మాసాలు గడిచిపోయింది. నేటికీ డిగ్రీ అడ్మిషన్లు పూర్తికాలేదు. సింగిల్ మేజర్ అండ్ డ్యూయల్ మేజర్ విధానాల్లో దేన్ని అమలు చేయాలో ప్రభుత్వానికి స్పష్టత లేదు. ఈ కారణంగా అడ్మిషన్లలో ఆలస్యం జరిగింది. వస్తున్న వార్తలను, జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే దీనికి మరో కారణం లేకపోలేదు. చాలామంది విద్యార్థులు డిగ్రీలో జాయిన్ అయిన తర్వాత ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వచ్చినప్పుడు డిగ్రీని అర్ధాంతరంగా నిలిపివేసి ఇంజనీరింగ్‌లో చేరుతున్నారు. దీని మూలంగా కళాశాల యాజమాన్యాలు డిగ్రీలో కొన్ని సీట్లను కోల్పోతున్నాయి. అందుకే ఇంజనీరింగ్ మొదటి విడత పూర్తయిన తర్వాత డిగ్రీ సీట్లు భర్తీ చేయాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించక ముందే ఇంజనీరింగ్ అడ్మిషన్లకు గ్రీన్ సిగల్ ఇవ్వడమే దీనికి నిదర్శనం. డిగ్రీ కోర్సుల్లో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది వరకు చేరుతున్నారు. గత సంవత్సరం 1.30 లక్షల మంది జాయిన్ అయ్యారు. ఉన్నత విద్యా మండలి చెబుతున్నట్లు డిగ్రీ నుంచి ఇంజనీరింగ్ ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య కేవలం 10,000 లోపే ఉంటుంది. డిగ్రీలో చేరి ఇంజనీరింగ్ వైపు వెళ్తున్నారనే ఆలోచనతో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులకు మూడు నెలలపాటు ఖాళీగా ఉంచడం సరైన నిర్ణయం అనిపించుకోదు. ఇలా అడ్మిషన్లు ఆలస్యంగా ప్రారంభించడం వలన విద్యా సంవత్సరం వేగంగా ముగించాల్సి వచ్చినప్పుడు%ా%ఆ విద్యా సంవత్సరం కుదించబడుతుంది. సెమిస్టర్‌కు సెమిస్టర్‌కు మధ్య సమయం తగ్గి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్నారు. దీంతో ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతూ పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారు.

### ఆన్‌లైన్ అడ్మిషన్ విధానం

ఆఫ్‌లైన్ ద్వారా అడ్మిషన్లు జరిగినప్పుడు విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలో జాయిన్ అయ్యేవాళ్లు. కానీ గత ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. అన్ని కాలేజీలను నాలుగు గ్రేడ్లుగా విభజించింది. కళాశాల మౌలిక పరిస్థితుల ఆధారంగా గ్రేడ్లను ప్రకటించింది. వచ్చిన గ్రేడ్ ప్రకారం కళాశాలకు సీట్లు, ఫీజులు ఖరారు చేసింది. దీనితో అప్పటి వరకు తక్కువ ఫీజులు వసూలు చేసే అనేక కళాశాలలు ఫీజులు పెంచుకున్నాయి. కానీ అప్పటి వరకు ఎక్కువ ఫీజులు వసూలు చేసే కళాశాలలు మాత్రం ఫీజులు తగ్గించలేదు. ఫలితంగా ఈ నిర్ణయం కళాశాల యాజమాన్యాలకు తప్పితే విద్యార్థులకు ఏ రకంగానూ ఉపయోగపడలేదు. ఇకపోతే ఈ ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానం విద్యార్థులకు మరిన్ని చిక్కులు తెచ్చిపెడుతుంది. ఈ ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభ సంవత్సరంలో అనేక టెక్నికల్ సమస్యలు వచ్చి కొంతమంది సీట్లు పొందలేక సంవత్సర కాలాన్ని వృధా చేసుకున్నారు. మూడు విడతల్లో అడ్మిషన్లు జరగడం మూలాన మొదటి విడతలో జాయిన్ అయ్యేవాళ్ళకు చివరి విడతలో జాయిన్ అయ్యేవాళ్ళకి మధ్య కొన్ని నెలల గ్యాప్ ఏర్పడుతుంది. మొదటి విడతలో చేరిన విద్యార్థులకు వెంటనే క్లాసులు ప్రారంభం అవుతున్నాయి. చివరి దశలో జాయిన్ అయిన విద్యార్థులకు ఆ క్లాసులు నడవక, చేరిన కొంత కాలానికే పరీక్షలు రావడంతో వాటికి సిద్ధం కాలేకపోతున్నారు. చాలామంది ఇప్పటికే ప్రైవేట్ కళాశాలల్లో దరఖాస్తులు పెట్టుకొని తీరా అక్కడ సీటు రాకపోవడంతో ముందుగా కట్టిన అడ్మిషన్ ఫీజులు నష్టపోతున్నారు. కళాశాల యాజమాన్యాలు అడ్మిషన్లు చేపట్టినప్పుడు కేవలం తమ కాలేజీలకు మాత్రమే వెబ్ ఆప్షన్ ఇస్తున్నాయి. మిగిలిన కళాశాలల ఆప్షన్ పెట్టడంలేదు. దీంతో ఆ కాలేజీలలో సీటు రాక, ఇతర అనుకున్న చోట సీట్లు నిండిపోయి మేనేజ్‌మెంట్ కోటాలో అనివార్యంగా జాయిన్ అవ్వాల్సి వస్తున్నది. అలా జాయిన్ అయిన వారు ప్రభుత్వం నుండి రావాల్సిన స్కాలర్‌షిప్ పొందలేక, వేలాది రూపాయల ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా అదే బాట పడుతున్నది. ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు జరపాలంటూనే యాజమాన్యాలను సంతృప్తి పరచడం కోసం ఆఫ్‌లైన్ ద్వారా కూడా అడ్మిషన్లు జరుపుకోవచ్చు అంటుంది. ఆఫ్‌లైన్ ఉన్నప్పుడు మళ్లీ ఆన్‌లైన్ ఎందుకు? అయితే ఆన్‌లైన్ ద్వారా జరగాలి. లేదంటే ఆఫ్‌లైన్ ద్వారా జరగాలి. అలా కాదని రెండు విధాలుగా జరిగితే ఆఫ్‌లైన్‌లో భర్తీ చేసుకున్న వారు ఆన్‌లైన్‌లో కూడా ఆప్షన్లు పెట్టడం వలన సీట్ల సర్దుబాటులో గందరగోళం ఏర్పడుతుంది.

### మేజర్, మైనర్ సబ్జెక్ట్ విధానం

గతంలో ఒక గ్రూపులో మూడు గ్రూప్ సబ్జెక్టులు, రెండు లాంగ్వేజ్‌లు, రెండు ఫండమెంటల్ కోర్సులు ఉండేవి. దీని ద్వారా అన్ని గ్రూపులపైన విద్యార్థి మంచి పట్టు సంపాదించేవాడు. కానీ ఒక అంశంపై పూర్తి స్థాయిలో పట్టు సంపాదించాలనే వంకతో మేజర్, మైనర్ సబ్జెక్టులను తీసుకు వచ్చింది. ఈ మేజర్, మైనర్ సబ్జెక్ట్ విధానం కంపెనీలకు చీప్, స్కిల్డ్ లేబర్‌ని అందిస్తుంది తప్పితే విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడం లేదు. ఇప్పటికే నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠశాల స్థాయి నుండే కేవలం గ్రూప్ సబ్జెక్టులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ మిగిలిన సాంఘిక శాస్త్రం, లాంగ్వేజ్ సబ్జెక్టులను పక్కన పెట్టేస్తున్నారు. చివరి రెండు నెలల్లో పరీక్షలు దగ్గర పడుతున్నాయి అన్నప్పుడు అన్నింటిని ఒకేసారి వారిపై రుద్దేస్తున్నారు. ఇంటర్మీడియట్‌లో కూడా అదే జరుగుతున్నది. ఇప్పుడు డిగ్రీకి కూడా దాన్ని ఆపాదించాలని చూస్తున్నారు. ఈ మేజర్-మైనర్ విధానం వలన కొన్ని గ్రూపులకు మాత్రమే డిమాండ్ పెరిగి మిగిలిన గ్రూపులకు ఎటువంటి ప్రాధాన్యతా లేకుండా పోతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫార్మా లేకుంటే సాఫ్ట్‌వేర్ కంపెనీల్లోనే ఉపాధి దొరుకుతుంది. అందువల్ల ఎక్కువమంది విద్యార్థులు అయితే కెమిస్ట్రీ లేకుంటే కంప్యూటర్ సైన్స్‌ని మేజర్, మైనర్ సబ్జెక్టులుగా ఎంచుకుంటున్నారు. దీనివల్ల మిగిలిన గ్రూపుల్లో చేరేవారు లేక%ా%పి.జి కి వచ్చేసరికి చదివేవారి సంఖ్య రోజురోజుకి తగ్గిపోతున్నది. ఈ కారణంగా యూనివర్సిటీల్లో సదరు కోర్సులు ఎత్తివేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మైనర్ సబ్జెక్టులకు తక్కువ క్రెడిట్ పాయింట్లు ఉండటం వలన ఆ సబ్జెక్టులతో పి.జి చదవడానికి వీలు లేకుండా పోతున్నది.

## కల్తీ కల్లు వల్ల కుటుంబాల నాశనం

**మండిపడ్డ దయానంద్ ముదిరాజ్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

కల్తీ కల్లు ప్రాణాలను హరిస్తోంది. రాష్ట్రంలో నిరుపేదల బలహీనతను ఆసరాగా చేసుకొని, కొంతమంది వ్యాపారులు తమ వ్యాపార లాభాల కోసం మద్యం కల్లును రసాయనాలతో కల్తీ చేయడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయి. వనపర్తి పట్టణంలో ఈ విషయాన్ని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ తీవ్రంగా ప్రస్తావించారు. శారీరక శ్రమను తట్టుకోలేని స్థితికి ప్రజలు చేరిపోతున్నారు. ఈ కల్లు తాగినవారు బలహీనంగా మారి, ఎముకల గూడులా తయారవుతున్నారు. కుటుంబాల జీవితాలు నాశనం కావడమే లక్ష్యంగా కొంతమంది కల్లు వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. అధికార యంత్రాంగం దీనిపై గట్టి నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని, అనుమతుల్లేకుండా విక్రయాలు చేస్తున్నవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో గతంలోనూ కల్తీ కల్లు కారణంగా అనేకమంది అనారోగ్యానికి గురయ్యారు. కొందరి మరణంతో వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. చదువు మానేసి జీవనోపాధి కోల్పోయిన కుటుంబాల సంగతి మర్చిపోలేమని అన్నారు. మరింత నిర్లక్ష్యం జరిగినట్లయితే, వందల కుటుంబాలు రోడ్డుపైన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జిల్లా స్థాయి అధికారులు తక్షణం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కడారి నవీన్ నిరుపేదలకు టిఫిన్స్- పండ్ల పంపిణీ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ శాసనసభ్యులు డాక్టర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, శుక్రవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వీర అభిమాని, చేర్యాల మండల బిఆర్ఎస్ యువజన నాయకులు కడారి నవీన్ తన సొంత ఖర్చులతో సికింద్రాబాద్ లోని 50 మంది పేదలకు పండ్లు, టిఫిన్స్ లను పంపిణి చేయడం జరిగింది.



# ప్రశాంతంగా బోనాలు

## ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష

## 13న సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు



సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

## ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా

## ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్

**అక్షిత ప్రతినిధి :**



లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్?లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రైడన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్? 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్?ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు.రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్?ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్?నర్?షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్? మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్?కు వెళ్లింది.లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్?ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్?ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చిలర్లో బషీర్?తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్?ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్?ను ముగించాడు. దీంతో పేస్?కు అనుకూలమైన ఈ పిచ్?పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది.తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్?ను పెవిలియన్?కు పంపి టీమ్ఇండియాను గేమ్?లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్?ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.



# వరుస బంతుల్లో ఐదు వికెట్లు

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్? మ్యాచ్?లో ఓవర్?లో ఒక వికెట్ పడగొట్టడం కోసం బౌలర్లు ఎంతో శ్రమిస్తారు. ఒక్కోసారి సింగిల్ ఓవర్?లోనే రెండు, మూడు వికెట్లు కూడా కూల్చుతారు. అలా అప్పుడప్పుడు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటుకున్నన సందర్భాలూ మనం చూశాం. కానీ వరుస బంతుల్లో ఓ బౌలర్? ఐదు వికెట్లు పడగొడితే అది రికార్డే కదూ! ఇలాంటి అరుదైన సంఘటన నిజంగానే నమోదైంది. ఐర్లాండ్?కు చెందిన ఆల్ రౌండర్ కర్టిస్ కాంఫర్ ప్రపంచ క్రికెట్?లో చరిత్ర సృష్టించాడు. అతడు ఇంటర్- ప్రావిన్షియల్ %u%20 ట్రోఫీలో ఈ లైఫ్ టైమ్ అచీవ్?మెంట్ సాధించాడు. ఈ టోర్నీలో రీసెంట్?గా నార్త్ వెస్ట్ వారియర్స్- మున్స్టర్ రెడ్స్ మధ్య జులై 10న మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?కు డబ్లిన్లోని శాండీమౌంట్లోని పెంబ్రోక్ క్రికెట్ క్లబ్ వేదికైంది. ఈ మ్యాచ్?లోనే కర్టిస్ కాంఫర్ అరుదైన ఘనత సాధించి, ప్రపంచ రికార్డుల్లోకెక్కాడు.189 పరుగుల ఛేదనలో నార్త్ వెస్ట్ వారియర్స్ 11.4 ఓవర్లకు 87-5 స్కోర్?తో ఉంది. ఈ ఓవర్?లో చివరి రెండు బంతుల్లో కాంఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 12వ ఓవర్?లో ఒక పరుగు వచ్చింది. దీంతో వారియర్స్ జట్టు 13 ఓవర్లకు 88-7తో నిలిచింది. 14వ ఓవర్?లో కాంఫర్ మళ్లీ బంతి అందుకున్నాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు వికెట్లు కూల్చి వారియన్స్?ను 88 పరుగులకే ఆలౌట్ చేశాడు.అలా ఒక్క పరుగు తేడాలో వారియర్స్ జట్టు చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. కాంఫర్ దెబ్బకు నలుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. దీంతో కాంఫర్ హ్యాట్రిక్ నమోదు చేయడమే కాకుండా, వరుస 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్?గానూ రికార్డు సృష్టించాడు. ఫలితంగా మున్స్టర్ రెడ్స్ 100 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్?లో 2.3 ఓవర్లు బౌలింగ్ చేసిన కాంఫర్ 16 పరుగులిచ్చి 5 వికెట్లు నేలకాల్చాడు. వరుసగా ఐదు బంతుల్లో ఐదు వికెట్లు తీసిన తొలి పురుష క్రికెటర్?గా కాంఫర్ రికార్డ్ కొట్టాడు. అయితే గతంలో మహిళల క్రికెట్?లో జింబాబ్వేకు చెందిన ఆల్ రౌండర్ కెలిస్ న్ధోవు ఈ ఫీట్ సాధించింది. ఆమె 2024లో డొమెస్టిక్? %u%20 టోర్నమెంట్?లో ఈగల్స్ జట్టుపై 5 బంతుల్లో 5 వికెట్లు తీసింది. కాగా, కాంఫర్ గతంలో 2021 టీ20 ప్రపంచ కప్ సందర్భంగా నెదర్లాండ్స్పై నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రణాళిక

## స్వతంత్ర భారత దేశ చరిత్రలో సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

## తిరుమలగిరి సభ చరిత్రలో నిలిచి పోవాలి

## సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి**



నేను పుట్టి పెరిగిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని కనీ విని ఎరగని రీతిలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 14 న తిరుమలగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ సభ ఏర్పాట్లను శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖ మంత్రి, అడ్లూరి లక్ష్మణ్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమలగిరిలో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.పదేళ్లుగా ప్రజల సమస్యలను కళ్లారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని గత టీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల పాలనలో గాని ఏనాడు రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని అన్నారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారి పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం ఒక సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలను వెచ్చించి మూడు కోట్ల పది లక్షల జనాభా కి 6 కిలోల చొప్పున అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. పోయిన యాసంగి లో సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ధాన్యం కొనుగోలు రేషన్ కార్డులు పంపిణీ, వికలాంగులకు రైతులకు రైతు కూలీలకు బాగుండాలని లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మందుల సామేల్ నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆయన నాయకత్వంలో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో రానున్న రోజుల్లో అభివృద్ధి పరుస్తామని తెలిపారు.సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మనడానికి నిదర్శనం దళిత ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కు మంత్రి పదవి, గిరిజన బిడ్డ అయినా శంకర్ నాయక్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని అదేవిధంగా మనం లోకల్ బాడీ ఎన్నికలకు పోవాలని మేము ఇచ్చిన మాట నిలబెట్టుకొని క్యాబినెట్లో తీర్మానం చేసి ఆర్డినెన్స్ పాస్ చేశామని తెలిపారు. స్వాతంత్ర ముందుగానే స్వాతంత్రం తరువాత గాని వందేళ్ళ చరిత్రలో బీసీ కులగలను చేసిన చరిత్ర లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తీసుకువచ్చి వారి కళ నెరవేరే విధంగా ప్రజలందరికీ కడుపునిండా మంచి నాణ్యమైన తిండిని తినే విధంగా సన్న బియ్యం అందజేస్తున్న విషయం ప్రజలందరూ గమనించాలన్నారు.చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు గ్రామాలు నుండి తండాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సుధీర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ, సివిల్ సప్లై శాఖ డైరెక్టర్ ప్రసాద్, ఆర్డీవో వేణు మాధవరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు, సింగిల్విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, జై భీమ్ జై బాపు జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్లు, వివిధ యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# సామ్‌సంగ్ ట్రై-ఫోల్డ్ ఫోన్

**న్యూయార్క్, అక్షిత ప్రతినిధి :**

కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్సంగ్..ఈ ఏడాది చివరినాటికి ట్రై-ఫోల్డ్ స్మార్ట్ఫోన్ను విడుదల చేయబోతున్నది. దేశీయ మార్కెట్లోకి గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, ఫ్లిప్ 7 స్మార్ట్ఫోన్లను విడుదల చేసిన అనంతరం కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మిన్సోయిక్ కాంగ్ మాట్లాడుతూ.. వచ్చే ఆరు నెలల్లో మూడు మడతలు కలిగిన స్మార్ట్ఫోన్ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. ప్రస్తు తం ఈ ఫోన్ అభివృద్ధి దశలో



ఉన్నదని, న్యూఢిల్లీకి సమీపంలో ఉన్న ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించినట్టు తెలిపారు. ఇప్పటికే చైనాకు చెందిన స్మార్ట్ఫోన్ల తయారీ సంస్థ హ్యువాయ్ ఇప్పటికే ట్రై-ఫోల్డ్ ఫోన్ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి ..డాక్టర్ శ్రీనివాస్ సమరథ్



**మిర్యాలగూడ, జూలై 11 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నాడని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి రోజూ సుమారు 30 మంది రోగులు డయాలిసిస్ చేయించుకుంటున్నారని తెలిపారు. గతంలో డయాలిసిస్ తక్కువ ఉండటం 15 మందికే అవకాశం ఉండేదని ప్రస్తుతం 100మందికి పెరిగిందనీ పెర్కోన్నారు. అదేవిధంగా అత్యాధునిక పోస్టు మార్టం గది నిర్మిస్తున్నారని, ఫ్రీజర్ ఏర్పాటు, మార్చురీ గది ఎయిర్ కండిషనన్ ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవాలు గణనీయంగా పెరిగాయని ఆయన తెలిపారు.

# శ్రీనివాస్ పోరాటంతోనే కబ్జా చెర నుంచి చెరువుకు రక్షణ

## దాసరాజు శ్రీనివాస్ ను అభినందించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



యువత పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని దాసరాజు శ్రీనివాస్ నిరూపించాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మూడు సంవత్సరాలు పోరాటం చేసి ఆక్రమణకు గురైన చెరువును కాపాడిన దాసరాజు శ్రీనివాస్ ను శాలువా కప్పి అభినందించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ వందలాది మంది రైతుల పంట సాగుకు అనుకూలంగా ఉన్న మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం కానుగకుంట చెరువు 16 ఎకరాలు ఆక్రమణకు గురికాగా అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ మూడు సంవత్సరాలుగా 2022 నుంచి దశలవారీగా తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూనే ఆ తర్వాత లోకాయుక్తకు సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేయడంతో చివరకు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేయగా అది ఆక్రమణని తేలడం జరిగిందన్నారు. యువత అన్యాయాన్ని,అక్రమాలను ప్రశ్నించడంలో ముందుండాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సామాజిక సేవ చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

# మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకులాలలో వన మహోత్సవం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమం... పెంబర్తి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, బచ్చన్నపేట మహాత్మా జ్యోతబా పూలే బీసీ గురుకుల.. బాలికల జూనియర్ కాలేజీ, స్కూల్ లో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ, జూనియర్ కళాశాల, స్కూల్లో 200 వందల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎ. శ్రీనివాస్ పాల్గొని, మొక్కలు నాటి, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ... పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయని మొక్కలను మనం కాపాడితే మొక్కలు మనల్ని కాపాడుతాయని వాతావరణ కాలుష్యం తగ్గుతుందని మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని యుపిఎస్సి, గ్రూప్ జాబ్స్ మొదలైన ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సార్థకం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి, బచ్చన్నపేట బాలికల స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అనిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహిళా సంఘం సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**తెలకపల్లి 11 జూలై (అక్షిత ప్రతినిధి )**

తెలకపల్లి మండలం లో తాల్లపల్లి గ్రామ పంచాయతీ భవనంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు సమక్షం లో మహిళా సంఘం సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించడం జరిగింది.మరియు 436 రూ.చెల్లిస్తే ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా 2.00 లక్షలు భీమా గురించి,మరియు 20 రూ.చెల్లిస్తే ప్రధాన మంత్రి సురక్ష భీమ 2.00 లక్షలు భీమా సౌకర్యం ఉన్నది అని ఇన్సూరెన్స్ లేని వాళ్ళు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది టి జి బి బ్రాంచి ఫీల్డ్ ఆఫీసర్ తులసి మేడం, ఎ పి యం చంద్రయ్య, స్త్రీ నిధి మేనేజర్ నాగరాజు,సీసీ సుజాత, వి ఓ ఏ లు,సంఘా సభ్యులు గ్రామ సభ్యులు హాజరవ్వడం జరిగింది.




# కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి





దోర్న కృష్ణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో పొలానికి అడ్డుగా వేసుకున్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరింపైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో మా యొక్క సర్వే నెంబరు 196 లో గల భూమికి అడ్డుకంచె 26 కడీలను గుర్తుతెలియని వ్యక్తులు ద్వంసము చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో డోర్న కృష్ణ రెడ్డి తండ్రి పెంటా రెడ్డి వయసు 73 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా పొలం కు వేసుకున్న కంచెను ధ్వంసం చేశారని వంశమైన కడ్డీలు విలువ సుమారుగా 40,000/- నుంచి 50,000/- వరకు ఉంటుందని, ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తాగిన మైకంలో చేసినట్లు పక్కన ఉన్న మద్యం బాటిల్లను ఆధారంగా అర్థమవుతుందని, నాకు జరిగిన ఈ అన్యాయానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, శుక్రవారం చేర్యాల పట్టణ, మండల పార్టీ కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో చేర్యాల అంగడి బజారు వద్ద ఘనంగా పల్ల రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలకు విద్యా మరియు ఆరోగ్యపరంగా ఎంతో సహాయపడుతున్నా గౌరవం మన ఎమ్మెల్యే కే దక్కుతుందని, తన ఆరోగ్యపరంగా తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోనికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య, జిల్లా సభ్యులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్, ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, పూర్మ వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లో లోలీడర్ మంగోల్ చంటి, యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య, మండల అధ్యక్షురాలు మీసా పార్వతి, పట్టణ కార్యదర్శి బుర గోని తిరుపతి గౌడ్, మండల కార్యదర్శి కోతి దాసు, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు యాట బిక్షపతి, నాయకులు ఒకలాభరణం పంతులు నరసయ్య, యాట యాదగిరి, ఆకుల రాజేష్ గౌడ్, బిరెడ్డి ఇన్నారెడ్డి , ఒగ్గు శ్రీశైలం, కూరపాటి మధు, బంగారు గళ్ళ కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

**డిండి, అక్షిత ప్రతినిధి :**



2023 సాధారణ ఎన్నికల్లో బీసీ లకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీ లకు 42% రిజర్వేషన్ ల ఆర్డినెన్సు తెచ్చినందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డ మీది సాయి ఆధ్వర్యంలో శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా ప్రాధాన్యత ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం రాములు మేకల కాశన్న బాధమోని శ్రీనివాస్ గౌడ్ నూకం వెంకటేష్ ఏం ఏ ఖలీం ఉమర్ ఖయ్యూమ్ సలీం పొలం శ్రీనివాసులు కటికర్ల సాయిబాబు కటికర్ల పర్వతాలు కొంపల్లి వేణుగోపాల్ షబ్బీర్ గొడుగు తిరుపతయ్య హాబీబ్ ఆసిఫ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్దారులను వికలాంగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పోషబోయిన మల్లేశం బిఆర్ఎస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరా పింఛన్దారులకు 2016 నుండి 4000 వేలు పెంచుతామని దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 పెంచుతామని ఒక కుటుంబంలో వృద్ధాప్య పించెను ఒక్కరికే కాకుండా భార్యాభర్తలకు ఇద్దరికీ ఇస్తామని అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పించను పెంచింది లేదు కొత్త పెన్షన్ సాంక్షన్ ఇచ్చింది లేదు స్పోసు తప్ప భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ వితంతు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు అలాగే అన్ని రకాల పింఛన్దారులకు తక్షణమే కొత్త పింఛన్లు సాంక్షన్ చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని.. శుభాకాంక్షలు తెలిపిన...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేటీఆర్... అజీజ్ నగర్లోని వారి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన : అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి.సుదర్శన్ రెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**



తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ, వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని గ్రంథాలయం సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమాన్ని అల్వాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జి. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు,మంత్రులు.వనపర్తి ఎంఎల్ఏ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ నాయకులు ఈ నిర్ణయం బీసీ వర్గాల హక్కులకు న్యాయం చేసే మార్గం అని వ్యాఖ్యానించారు., కార్యాకర్తలు సంఘీభావంగా పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అఖిలభారత యువజన సమాఖ్య జెండాలు ఎగరవేయాలి

**డిండి, అక్షిత ప్రతినిధి :**



సిపిఐ డిండి మండల ప్రజా భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి పాల్గొని మాట్లాడుతూ యువతను చైతన్య పరచాలని గ్రామాల్లో డ్రగ్స్ మహమ్మారి విస్తరిస్తుందని దానిని అరికట్టాలని అదేవిధంగా యువకులను చైతన్య పరిచి యువజన సంఘంలో యువతను చేర్చి వారి భవిష్యత్తు కోసం పేద ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించి ప్రతి గ్రామంలో యువజన కమిటీలు వేయాలని అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ పాల్గొని యువజన సమాఖ్య బలోపేతం కోసం అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఎన్నుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలిమినేటి నరేష్,ఆర్కపల్లి మహేష్, కోశాధికారి నాయక్ మధుకర్, ఎండీ ఆదిల్, ప్రవీణ్, గోవర్ధన్,సాయి కుమార్,శివ పాల్గొన్నారు.

# నోటీసులను పట్టించుకోని నల్గొండ జిల్లా పోలీసులపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆగ్రహం

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్ము మండల ఎస్సై సతీష్ పై చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్కు గత 20 రోజుల క్రితం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఆ ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించిన జాతీయ ఎస్టీ కమిషన్, నల్గొండ జిల్లా ఎస్పీ ఎస్సై సతీష్కు నోటీసులు జారీ చేశారు 2025 జూలై 11న జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. విచారణకు రావలసిన రోజు నల్గొండ జిల్లా నుండి ఏ పోలీస్ అధికారి హాజరు కాకపోవడంతో జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్గా స్పందించి, నల్గొండ జిల్లా ఎస్పీ, ఎస్సై పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విచారణకు అధికారులు హాజరుకాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన కమిషన్,ఈ వ్యవహారాన్ని రాష్ట్ర స్థాయి ఐజీ కి అందజేస్తూ చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు.


## మంత్రి తుమ్మలను కలిసిన దూదేకుల సంఘం నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూరుబాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన షేక్ బడే సాహెబ్ కు తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం లో దూదేకుల భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించమని కోరడం జరిగింది మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు త్వరలో కేటాయిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకుండయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా సీనియర్ నాయకులు రామన్నపేట సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సుభాని బాబు జిల్లా నాయకులు రియల్ ఎస్టేట్ అన్వర్ పాషా జిల్లా కమిటీ సభ్యులు కోటపాడు మస్తాన్ వలి పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# నలందా నేపథ్యంలో 'గేమ్ ఆఫ్ ఛేంజ్'

5వ శతాబ్దం నుంచి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వవిద్యాలయం నేపథ్యంలో జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో రూపొందిస్తున్న చిత్రం 'గేమ్ ఆఫ్ ఛేంజ్'. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా రానుంది. జాతీయ, అంతర్జాతీయ నటులతో ఈ చిత్రాన్ని రూపొందించారు. సిధిన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మాతలు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా ఇటీవల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గుప్తుడి కాలం నాటి యథార్థ సంఘటనలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని నిర్మాత, హీరో సిద్ధార్థ్ రాజశేఖర్ తెలిపారు. స్ఫూర్తివంతమైన కథాంశమిదని నిర్మాత మీనా చాబ్రియా పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీరాజ్ సాజి, దర్శకత్వం: సిధిన్.



# ధనుష్ 54 మొదలైంది

తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉన్న హీరోల్లో ధనుష్ ఒకరు. ఇటీవలే ఆయన 'కుబేర' చిత్రంతో భారీ హిట్ దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన వరుసగా సినిమాల్ని అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ధనుష్ 54వ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. డీ54 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఇషారి కె గణేష్ నిర్మాత. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా మొదలుపెడుతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ధనుష్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. హై ఇంటెన్సిటీ యాక్షన్ చిత్రమిదని, ధనుష్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. మమితబైజు, కె.ఎస్.రవికుమార్, జయరామ్, కరుణాస్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: తేని ఈశ్వర్, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, దర్శకత్వం: విఘ్నేష్ రాజా.



# ప్రతీకారం తీర్చుకుంటా

అడవి శేష్ 'డెకాయిట్' గ్లింప్స్ సినిమాపై విపరీతమైన బజ్ క్రియేటయ్యేలా చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 25న 'డెకాయిట్'ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు కూడా. ఇదిలావుండగా.. కథానాయిక మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాకు సంబంధించి చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది. తన నుదుటికు తగిలిన గాయాన్ని చూపిస్తూ 'సబ్‌కా బద్లా లేగీ జూలియట్' అంటూ పోస్ట్ చేశారు మృణాళ్. ఈ ఫొటోలో తన పక్క అడవి శేష్ కూడా ఉండటం గమనార్హం. 'అందరిపై ప్రతీకారం తీర్చుకుంటా' అనేది ఈ పోస్ట్‌కు తెలుగర్థం. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌లో మృణాళ్ ఠాకూర్‌ని అడవి శేష్ 'జూలియట్..' అని సంబోధించిన విషయం తెలిసిందే. పైగా ఇది ఓ బ్రేకప్ ప్రేమజంట మధ్య నడిచే ప్రతీకార కథ అని ఈ సినిమా టీజర్ ఇప్పటికే చెప్పేసింది. ఈ నేపథ్యంలో మృణాళ్ చేసిన ఈ పోస్ట్ సినిమాపై ఇంకొంచెం హైప్‌ని పెంచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. షనీల్‌డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, కామాక్షి భాస్కర్ల ఇతర తారాగణం.



# కార్తీ కొత్త చిత్రం 'మార్షల్'

కార్తీ సినిమా అంటే కథలో ఏదో వైవిధ్యం ఉంటుందన్నది ప్రేక్షకుల నమ్మకం. కెరీర్ ఆరంభం నుంచి వినూత్న కథలతో ప్రయాణం సాగిస్తున్నారాయన. 'సత్యం సుందరం'తో గత ఏడాది మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు విమర్శకుల్ని మెప్పించారు. తాజాగా కార్తీ తన 29 చిత్రానికి శ్రీకారం చుట్టారు. 'మార్షల్' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిజా దర్శకత్వం వహిస్తున్నారు.గురువారం సినిమాను ప్రారంభించడంతో పాటు రెగ్యులర్ షూటింగ్‌ను కూడా మొదలుపెట్టారు. 'అత్యున్నత సాంకేతిక, నిర్మాణ విలువలతో తెరకెక్కించబోతున్న యాక్షన్ ఫ్యామిలీ డ్రామా ఇది. కార్తీ మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపిస్తారు' అని చిత్రబృందం పేర్కొంది. కల్యాణి ప్రియదర్శన్, సత్యరాజ్, ప్రభు, లాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సత్యన్ సూర్యన్, సంగీతం: సాయి అభ్యంకర్, నిర్మాతలు: ఎస్.ఆర్.ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు, రచన-దర్శకత్వం: తమిజా.



# సిల్లీ న్యూస్‌కి మా రియాక్షన్ ఇదే..

సినీ ఇండస్ట్రీలో రూమర్లు సర్వసాధారణం. మరీ ముఖ్యంగా సోషల్‌మీడియా వచ్చాక.. రైటర్లు ఎక్కువై పోయారు. చిన్న లూప్ దొరికితే చాలు.. దానిపై ఇష్టానుసారం అల్లేయడం ప్రస్తుతం పరిపాటైపోయింది. ఇందులో భాగంగానే రీసెంట్‌గా నయనతార దంపతులు విడిపోనున్నారంటూ కోలీవుడ్‌లో ప్రచారం మొదలైంది. ఈ జంట త్వరలోనే విడాకులు తీసుకోబోతున్నారన్న కోణంలో పలు వెబ్‌సైట్లలో కథనాలు కూడా వచ్చాయి. వీటిపై తాజాగా నయనతార స్పందించారు. తన భర్త విఘ్నేష్‌శివన్‌తో కలిసి దిగిన ఓ ఫొటోను షేర్ చేస్తూ.. 'మాపై వచ్చే సిల్లీ న్యూస్‌కి మా రియాక్షన్ ఇదే..' అంటూ అసత్య ప్రచారాలకు చెక్ పెట్టేశారు నయన్. నిజానికి ఈ వదంతులకు కారణం లేకపోలేదు. కొన్ని రోజుల క్రితం స్వయంగా నయనతార ఓ పోస్ట్ పెట్టారు. 'తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకోవడం పొరపాటు. నీ భర్త తప్పులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు..' అంటూ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు నయన్. అయితే.. ఏమైందో ఏమో.. కొన్ని గంటల వ్యవధిలోనే ఆ పోస్ట్‌ని డిలీట్ చేసేశారామె. అయితే.. అప్పటికే ఆ పోస్ట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్స్ విపరీతంగా వైరల్ అయిపోయాయి. దాంతో విడాకులు అంటూ ప్రచారం మొదలైంది. అదన్నమాట అసలు విషయం.



## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి

-కొత్త కలెక్టర్ కు విన్నవించిన ఖమ్మం జర్నలిస్టులు

-సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ఎంపి రేణుకచౌదరి జిల్లాఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డిలకు కూడా మొరపెట్టుకున్న జర్నలిస్టులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల రఘునాథపాలేం మండలం వి వెకంటాయపాలెం రెవెన్యూగ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవో నూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ పక్రియ నిలిచిపోయిందని కలెక్టర్ కు వివరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు. హైద్రాబాద్ నగరంలోని జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రింకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అనువయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని ఇది సిఎం హామి క్రింద జారీ అయిన జివో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ణప్తి చేశారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రషి చేస్తామని ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు.

**రేణుకచౌదరి,వంశీచంద్ రెడ్డిలకు కూడా జర్నలిస్టుల వినతిపత్రాలు**

ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి లను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుక చౌదరికి వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు. దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రషి చేస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి సీనియర్ జర్నలిస్టు, నల్లజాల వెంకట్రావ్ టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు పాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎంపీ రఘువీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాల వేసి నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం తీసుకువచ్చిందని తెలిపారు. ఫిబ్రవరి 4.2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4న కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు.పలు పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి అని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ కాంగ్రెస్



ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించింది అని అన్నారు. కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేబినెట్ కు బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి విద్యుత్ ఇవ్వాలి

## వైటిపిఎస్ 5 వ యూనిట్ పనులు వేగవంతం చేయాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని 5 వ యూనిట్ పనులను జనవరి, 2026 నాటికి పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, పవర్ ప్లాంట్ లోని ముఖ్యమైన పనుల పూర్తి







పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ తో కలిసి సందర్శించారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ విద్యుత్తు ఉత్పత్తి యూనిట్ ను, పవర్ స్టేషన్ కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డ్, తదితర యూనిట్లను ప్రిన్సిపల్ సెక్రటరీ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వనమహోత్సవం కింద పవర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఇంజనీరింగ్ అధికారులు, బిహెచ్ఇఎల్ ,జెన్కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.వైటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు వైటిపిఎస్ ప్రస్తుత పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ, సీఎండీలకు వివరిస్తూ 2015 జూన్లో తలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు అక్టోబర్ 2017 లో ప్రారంభం అయ్యాయని, సవరించిన అంచనాల ప్రకారం 36,131.99 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ యూనిట్లలో ప్రస్తుత పరిస్థితిని ఆయన తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జనవరి నుండి విద్యుత్ కు ఏర్పడే డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5 వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.రబీ సీజన్ తో పాటు, వేసవి ప్రారంభమవుతున్న దృష్ట్యా వైటిపిఎస్ అధికారులు, అలాగే బీహెచ్ఈఎల్ ఇంజనీరింగ్ అధికారులు వీటన్నింటిని పరిగణనలో తీసుకొని 5 యూనిట్ ద్వారా ఫిబ్రవరి, 2026 లో కాకుండా, జనవరి, 2026 లోనే విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటిపిఎస్ లోని ముఖ్యమైన పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేకించి పర్యావరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ,టౌన్షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సివిల్ పనులపై సైతం ప్రత్యేక దృష్టిని నిలపాలని,ప్రాజెక్టు పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని, ప్రతి పనిలో నాణ్యతను అభివృద్ధి చేసే విధంగా అధికారులు చూడాలన్నారు. తక్కువ ధరకు బొగ్గును తీసుకునే విధంగా అధికారులు మార్గాలు అన్వేషించాలని, థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు . రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ వైటిపిఎస్ కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ,ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారి భూసేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ప్రాజెక్ట్ ఆవరణలో ఉన్న స్క్రాప్ ను తొలగించాలని, అదే సమయంలో బిహెచ్ఇఎల్ అదనపు సిబ్బందిని నియమించి 5 వ యూనిట్ ను నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రైల్వే పనులు చేపట్టాలని, 2047 విజన్ ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలని సూచించారు. బీహెచ్ఈఎల్ పవర్ డైరెక్టర్ తీజేందర్ గుప్త మాట్లాడుతూ బీహెచ్ఈఎల్ తరపున ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వైటీపీఎస్ కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్ ,థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు, బీహెచ్ఈఎల్ సిఇ సురేష్, బీహెచ్ఈఎల్ఈడి వినోద్ జాకబ్, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు .





## శ్రీ సరస్వతిదేవి ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవాలు

**మిర్యాలగూడ, జూలై 11 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడమండలంలోని అవంతిపురం గ్రామంలో శ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్య మహాసంస్థానం దక్షిణ మాయ శ్రీ శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఉత్సవాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ త్రిపురనేని శరత్ బాబు పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అమ్మ వారి శాకాంబరి ఉత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శాకాంబరీ ఉత్సవంలో భక్తులు కూరగాయలు, పళ్ళు, పూలు సమర్పించి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఇఓ రామచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

### బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో ఖాళీగా వున్న అన్ని రకాల పోస్టులను అఢ్ హక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించి భర్తీ చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యాశాఖలో పర్యవేక్షణ పోస్టులు పూర్తిగా ఇన్చార్జిలతో కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 30 డిఇఓ పోస్టులు, 58 డిప్యూటీ డిఇఓ పోస్టులు, 830 ఎంఇఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని పదోన్నతుల భర్తీ చేయాలని చెప్పారు. డైట్, బిఈడి కళాశాలల అధ్యాపక పోస్టులు 2,300 ఖాళీగా ఉన్నాయని, 780 గెజిటెడ్ ప్రదానోపాద్యాయ పోస్టులు, దాదాపు 3000 వరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తక్షణం తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతి కల్పించి భర్తీ చేయాలని సూచించారు. సిఎం ఆదీనంలో వున్న విద్యాశాఖలో ఖాళీలు లేకుండా ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినందున వెంటనే అన్ని రకాల పదోన్నతులు కల్పించాలన్నారు. పక్షం రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి పదోన్నతులు పొందిన వారు విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోపి,మక్ల నాయక్,సైదా నాయక్, జాప్లు,మోతీలాల్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో రూ.5 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

### ప్రారంభించిన మంత్రులు పొన్నం, వివేక్, తుమ్మల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం రూ.5 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని వెంగళ్‌రావు నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో బస్తీలు, కాలనీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నేతలు తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లో మాత్రమే వివక్షపూరితంగా అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్టు- తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారి, ప్రజాప్రతినిధులు, మంత్రుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కొంత మంది ఉప ఎన్నికల సమయంలోనే ఇక్కడికి వస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 12 జూలై 2025 పేజీలు : 8


## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా వన మహోత్సవం



వార్త 8లో

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

తుంగతుర్తి నియోజకవర్గంను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా

స్వతంత్ర భారతదేశంలో సన్న బియ్యం పంపిణిని మించిన సంక్షేమ పథకం లేదు

జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలిరావాలి

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



వార్త 2లో



## దశదినకర్మ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

వార్త 8లో



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వార్త 8లో

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన కృష్ణమూర్తి చారి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను శుక్రవారం రోజు అయన నివాసంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి పరామర్శించి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ప్రజల ఆశీర్వాదం తో తొందరగానే మళ్ళీ ప్రజా సేవకు రావాలనీ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి**

రామన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



వార్త 3లో



## ఆర్డినెన్స్‌తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యం

వార్త 8లో

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**సామాజిక సమతుల్యత మా నినాదం**

**తుంగతుర్తి నియోజకవర్గంను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా**

**స్వతంత్ర భారతదేశంలో సన్న బియ్యం పంపిణిని మించిన సంక్షేమ పథకం లేదు**

**జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలిరావాలి**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పేదవారికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం**

**తిరుమలగిరిలో జూలై 14 న జరిగే సభని అందరం కలిసి విజయవంతం చేయాలి**

**రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరిమలగిరి నందు జూలై 14 న సిఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభోత్సవ%శీ% చేసే సభపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశం లోని ఏ రాష్ట్రము చేయని బిసి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బిసి లకి స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చామని, జూలై 10 న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో బిసిలకి 42 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు ఎస్ సి వర్గీకరణ చేశామని బిసి కులగణన,ఎస్సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా నేనే వ్యహరించానని తెలిపారు. జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని 13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం,అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తిని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని తెలిపారు. గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిలర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి భారతదేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిల్చిందని యాసంగి సీజన్ లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు. ధాన్యం సేకరణ, సన్న బియ్యం పంపిణి,రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకి ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తుంగతుర్తి నియోజవర్గం బియన్ ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని, తెలంగాణ సాయుధ పోరాటం లో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడినారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఎ మ్మెల్యే మందుల సామెల్ ప్రతి రోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ లు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండ ఉంటుందని ఈ సందర్బంగా మంత్రి తెలిపారు. తదుపరి ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఎ పథకం చేయలేదని, పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరు సమన్వయము చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ బిసిలకి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ జూలై 14 న నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి 9 మండలాలు, 2 మున్సిపాల్టీలు,154 గ్రామ పంచాయతీల నుండి 70,000 మంది తరలివచ్చి సభ ని విజయవంతం చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ లో అమలు జరుగుతుందని తెలిపారు. కృష్ణ, గోదావరి జలాలు గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిపిటి ద్వారా వివరించి గత పాలకుల వల్ల తెలంగాణ ప్రజలకి అర్ధం అయ్యేలా వివరించారాని అన్నారు. ఆనకట్టలు అనగానే కాటన్ దొర, కేఎల్ఆర్ పేర్లు గుర్తు వచ్చినట్టు పెట్టినట్టు ఎత్తి పోతల పథకాలు అనగానే రాబోయే రోజుల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు గుర్తు ఉండేలా నిర్మిస్తున్నారని అన్నారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నాడు దేశ రక్షకుడిగా,తెలంగాణ సంరక్షడిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నాడని ఈ ప్రాంత కన్న బిడ్డగా పేదవారు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని సన్నబియ్యం పంపిణి హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుల తిరుమలగిరి నుండి ప్రారంభిస్తునందుకు మంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డియస్ఒ మెహన్ బాబు, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ హరి ప్రసాద్, అధికారులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, సంకెపలి కొండల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, సుంకరి జనార్ధన్, మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్, తుంగతుర్తి నియోజవర్గ మీడియా ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, యువజన నాయకులు కుర్ర శ్రీనివాస్,బాకీ సజన్, పిఎన్ఆర్ నరేష్, వివిధ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కలిసిన రాష్ట్ర మంత్రులు





తుంగతుర్తి, అక్షిత ప్రతినిది

మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్ రెడ్డి నీ ఆయన నివాసంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ , చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నారు. వారి వెంట ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్ రెడ్డి, ఎంపీ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, సూర్యాపేట వ్యవసాయ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, గుడిపాటి నర్సయ్య, రేటినేని శ్రీనివాస్ రావు మడ్డికృష్ణ తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తో సామాజిక న్యాయం

### 42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంతో సంబురాలు

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట అక్షిత ప్రతినిధి



బీసీల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కల్పించడం కోసం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదించిన సందర్భంగా శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృద్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి రెహాన్, జి, ఎండి అక్రం,నాసర్, సుధాకర్,ప్రవీణ్, బొడ్డు సురేందర్ రావు, రమేష్,మహేష్, అబ్రహం కుమార్,నోముల ప్రవీణ్, అస్లాం, ఇనాయతుల్లా ,ప్రసాద్,శేఖర్ పాల్గొన్నారు

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

### రామన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

### తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

రామన్నపేట అక్షిత ప్రతినిధి

విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, బోధనారుసుములు విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి కళాశాల విద్యార్థులకు రావాల్సిన ఉపకారవేతనాలు, బోధనా రుసుంలు సకాలంలో రాకపోవడంతో సుమారుగా 8500 కోట్ల రూపాయలు బకాయిలు పడడం జరిగింది దీని మూలంగా అనేకమంది విద్యార్థులు విద్యకు దూరము అవుతున్నారు. ప్రైవేటు కళాశాలలో చదువు ముగించుకున్న విద్యార్థులకు టీసీలు,సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తూన్నారని దీని మూలంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు చేయడానికి ఉంటాయి గాని పేద విద్యార్థులకు చదువుకు పెట్టడానికి ఉండవని ప్రశ్నించారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేని ప్రభుత్వం విద్యాశాఖను ఏం బాగు చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు బోధన రుసుములు విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు తెగుళ్ల శ్రీనివాస్,సాయికుమార్ ,కొండగడప వందన ,కొండగడప చరణ్ ,శివ ,నవదీప్ ,విష్ణువర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు




## నూతన ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పోలీస్ స్టేషన్ కు ఇటీవల నూతన ఎస్ఐ గా వేముల నవీన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, శుక్రవారం ముస్త్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మీ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు శాంతి భద్రతల విషయంలో మాకు సహకరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షులు బండారి సతీష్, గౌరవ సలహాదారులు ఎలికట్టె నర్సింలు గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ మేడిపల్లి చందు, గ్రామ యూత్ అధ్యక్షులు బొలుగం చందు గౌడ్, సీనియర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లోని ఎంజెపిటిబిసి బాలుర గురుకులంలో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక :

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్ల మండల కేంద్రంలోని రామాపురం లో గల ఎం జె పి టి బి సి బాలుర గురుకుల పాఠశాల లో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ జరిగింది. 31 (టీ) ఎన్సిసి బెటాలియన్ నల్గొండ




అధికారుల పర్యవేక్షణలో, పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు దేహధారుడ్య , వైద్య మరియు రాత పరీక్షలు నిర్వహించి క్యాడెట్స్ ను ఎంపిక చేశారు. ఎన్సిసి తో విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యత అలవడుతుందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ప్రతినిధులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ , సిటీఓ గోపాలరావు ,ఏటీపీ నాగరాజు మరియు డిప్యూటీ వార్డెన్ సోమయ్య పాల్గొన్నారు.



# జనాభా నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలి...!

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎక్కువగా చేపట్టాలి...!!

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జూలై 11 వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని... పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో... ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు... వైద్య సిబ్బందితో జనాభా నియంత్రణపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... 1987 లో ఐక్యరాజ్య సమితి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోగా 1989 జూలై 11వ తేదీ నుండి ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కొరకు 61% లక్ష్యంకు గత సంవత్సరం 54 శాతం సాధించడం జరిగిందన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టికొత్తగా వివాహం జరిగిన మహిళలను గుర్తించి 23 సంవత్సరం లు ఉండి, ఆరోగ్యవంతురాలిగా ఉన్నప్పుడే గర్భం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియ చెప్పాలన్నారు. శిశువుకు శిశువుకు మధ్య 3 సంవత్సరముల వ్యవధి ఉండే విధంగా కుటుంబ నియంత్రణకు తీసుకునే చర్యలు వివరించి చెప్పాలన్నారు. గర్భిణీ దాల్చిన నాటినుండి ప్రసవం అయ్యేవరకుపది రోజులకు ఒక్కసారి తప్పనిసరిగా మహిళను సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి అందుకు తగినట్లుగా వైద్యం అందిస్తూ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ...మహిళలు సంపూర్ణ ఆరోగ్య వంతురాలిగా ఉన్నప్పుడు గర్భం దాల్చినట్లయితే గర్భస్రావాల రేటు తగ్గుతుందని, వైద్య సిబ్బంది ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు 32 శాతంగా ఉన్నామని తెలియజేశారు. అనంతరం ఒక పాపతో కుటుంబ నియంత్రణకు కృషిచేసిన కొండ పద్మను ఆదర్శ కుటుంబం గా గుర్తిస్తూశాలువా కప్పి, మెమెంటో తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. అదేవిధంగా అత్యధికంగా 700 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన డాక్టర్ శకుంతల, మోటివేషన్ పర్సన్ దీపారాణి, ఉత్తమ సేవలందించిన దేవరుప్పల మండల పి.హెచ్.సి. కి చెందిన ఆశా కార్యకర్త స్వప్న లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డాక్టర్ లు, ఏ.ఎన్. ఎమ్. లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం ఉపాధి సంఘాలకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని





**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాజీపేట్ ఫాతిమానగర్లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హజరైయ్యారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారురెండు కోట్ల నలభై లక్షలు చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకారాన్నందిం చినందుకు వారిని అభినదించారు, ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, స్థానిక కార్పొరేటర్లు మానసరాంప్రసాద్, సర్తాజ్ బేగం ,విజయశ్రీ రజలి యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ

**అక్షిత న్యూస్ అనంతగిరి**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి నందు ర్యాలీ నిర్వహించి అనంతరం ఇన్చార్జి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దేశ జనాభా పరిస్థితులకు అనుగుణంగా నియంత్రణ మరియు పెరుగుదల విషయంలో ప్రభుత్వం ఉద్దేశాలను అనుసరించి నడుచుకున్నట్లైతే దేశం ఆర్థిక అభివృద్ధి సాధించుటలో ముందుంటుందని అన్నారు, అదే రీతిగా ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ఉపేందర్ ,పి హెచ్ ఎన్ అనంతలక్ష్మి ,సూపర్వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, శాంత కుమారి, స్వాతి,కరుణ, పద్మావతీ ,ఉమా దేవి, రాజసులోచన,నరసింహా, కృష్ణ ,సుగుణ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# గోరింటాకు సంబరాలు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోరింటాకు పెట్టి దాని విశిష్టతను వివరించారు. పాఠశాలలో గోరింటాకు పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, రమేష్, మంజుల, శృతి, అనిత, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.





# పటాన్ చెరు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...

పటాన్ చెరు అక్షిత ప్రతినిధి... పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు అబ్జర్వర్, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్, టీజీఐసీ చైర్మన్, డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మరియు కో-అబ్జర్వర్, జనరల్ సెక్రటరీ దయాకర్ హాజరై పటాన్చెరు నియోజకవర్గంలో గ్రామ, మండల, బ్లాక్ స్థాయిల్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. ఇది కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న సంకల్పానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.



# అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు

## కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదు










**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఆదాని లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారికి రామన్నపేట మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల సర్వే నెంబర్లలలో 575,619, 593, 594,592, 728,585,586,587,588, 589, 590, 108,131,132,130,135, 448,449,450,451, 452,453,447, 446,443,442,441,444, 445, ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసీ, పర్యావరణ పరిరక్షణ వేదిక కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ.. అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆన్లైన్లో కంపెనీ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ వారు ఎలాంటి కంపెనీ పెడుతున్నారో స్పష్టంగా దరఖాస్తులో పేర్కొనలేదు. అదాని గ్రూప్ వారు గతంలో కూడా డిపిండిషియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీతో లీజ్ తీసుకున్నారు. అలా లీజు తీసుకున్న స్థలంలో అదాని గ్రూప్ వారు అంబుజా సిమెంట్ కంపెనీ పెడతామని కాలుష్య మండలితో గత సంవత్సరం 2024 అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట మండల ప్రజలు పాల్గొని అధాని గ్రూప్ వారికి అంబుజా సిమెంట్ కంపెనీ పెట్టవద్దని మా కుమ్మడిగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు తిరిగి అధాని గ్రూప్ వారు లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది తెలియపరచలేదు. అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ ఏర్పాటుచేసి తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, డేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్ రా%శీ% చందర్రావు ని నియమించటం పట్ల వారిని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కోదాడ పట్టణానికి చెందిన కోదాడ అసెంబ్లీ రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య ప్రముఖ సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రామచంద్రరావు ఈ ప్రాంత వాసి అయినందున తన సొంత గ్రామం నల్లబండగూడెం ను వీక్షించేందుకు ప్రజల తరఫున ఈనెల 14న రావాలని ఆహ్వానించినట్లు వారు తెలిపారు ఆరోజు రాత్రి అదే గ్రామంలో ఉంటున్నట్లు వారు తెలిపారు అనంతరం వారిని శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు వారి వెంట బిజెపి నాయకులు చిట్టిబాబు తదితరులు ఉన్నారు.



## కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని అక్షిత పత్రికలో రావడంతో, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.




**డిండి, అక్షిత ప్రతినిధి :**


అక్షిత

అందని పండులా మారిన, ఇందిరమ్మ ఇండ్లు

ఎన్ని ప్రభుత్వాలు మారిన పాలన మారకపోయే

స్వాతంత్రం వచ్చి 75 76 సంవత్సరాలు అవుతున్న నిరుపేదలు నిరుపేదలాగే బ్రతుకుతున్నారు

పాలకులకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారా మిగతా సందర్భాలలో గుర్తుకు రారా

డిండి, అక్షిత ప్రతినిధి :

డిండి పట్టణ కేంద్రంలోని డిఎన్టి కాలనీ సమీపాన ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని ఇటీవలే అక్షిత జాతీయ దినపత్రికలో ప్రచూరించడం జరిగింది శుక్రవారం కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దృష్టికి తీసుకువెళ్లారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కాలనీలో సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు ఎమ్మెల్యే బాలునాయక్ కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా అక్షిత జాతీయ దినపత్రికలో కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని ఇటీవల అక్షిత పత్రికలో ప్రచూరించడంతోనే కాలనీ సమస్యలు తెలుగులోకి వచ్చాయని వాపోయారు కొంత మంది విలేకరులకు మా కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని చెప్పిన రాయలేదని అక్షిత పత్రిక రాయడం వల్లే మా సమస్యకు పరిష్కారం దొరికిందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు అక్షిత రిపోర్టర్ కి ధన్యవాదములు తెలిపారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులపై స్పందించిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారుల చేత గిరిజనులపై జరిగిన అన్యాయాలపై బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందనగా కమిషన్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులో ఫారెస్ట్ భూముల విషయంలో జరిగిన అక్రమాలు, గిరిజన హక్కుల ఉల్లంఘనలపై పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాలని పేర్కొంది. సంబంధిత అధికారులు 30 రోజులలోగా నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించింది. ఈ చర్య గిరిజన సమాజానికి న్యాయం దక్కించడంలో ముందడుగు అని, ఫారెస్ట్ భూములపై జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసే దిశగా ఇది కీలకంగా మారుతుందని శివనాయక్ అన్నారు.



# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి**

**-100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి**

**-95 శాతం పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు లక్ష్యంగా కృషి**

**-విద్యాశాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాల పంపిణీ ఎఫ్ఆర్ఎస్ అమలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు ఎఫ్ఎల్ఎన్ పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని మౌళిక సదుపాయాల కల్పన హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు.పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాల ఇండెంట్ ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్ మౌళిక వసతుల కల్పన వివరాలు యూడిఐఎస్ఈలో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సిఎస్సిద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు. జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 71 శాతం ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉపాధ్యాయుల విద్యార్దుల నమోదు జరుగుతుందని అన్నారు. జీరో ఎఫ్ఆర్ఎస్ లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్. విద్యార్థుల హాజరు శాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్. గణనీయంగా పెరగాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్ ఎస్ఎంసి చైర్మన్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మనం పెట్టే డబ్బులు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా హెడ్ మాస్టర్ పకడ్బందిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని దీనికి ప్రత్యేకంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు ఆంగ్లం చదవడం రాయడం అర్థం చేసుకోవడం రావాలని అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే మూడు నెలల పాటు యుద్ద ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ సీఎంఓ రాజశేఖర్ ఈఈ ఆర్ అండ్ బీ ఎం పవార్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించిన అనంతుల శ్యామ్మోహన్ .





**కొండపాక అక్షిత ప్రతినిధి:**

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి అన్న నానుడికి ప్రత్యక్ష రూపంగా అనంతుల శ్యామ్ మోహన్ పిసిసి క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ ,ప్రముఖ పారిశ్రామికవేత్త తన పుట్టిన ఊరు కొండపాక గ్రామంలోని తను చదివిన పాఠశాల జడ్పిహెచ్ఎస్ కొండపాక పాఠశాలకు 60 వేల రూపాయల విలువగల మైక్ సౌండ్ పబ్లిక్ అడ్రస్ సిస్టం ను బహుకరించారు . విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వాటిని వినియోగించుకుంటూ గ్రామానికి తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్యామ్మోహన్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, రవీందర్ రెడ్డి ,బాలకిషన్, శ్రీలత ,శోభారాణి ,కృష్ణవేణి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపీడీవో గా రాములు బాధ్యతలు స్వీకరణ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో) గా ఎ. రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న యాకుబ్ నాయక్ నల్గొండ



జిల్లా కు బదిలీ కాగా జనగాం జిల్లా పాలకుర్తి లో పనిచేస్తున్న ఎ. రాములు రామన్నపేట కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తున్నారు. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని అయన కోరారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## -తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొపగాని శంకర్రావు అన్నారు. నిన్న ఖమ్మంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జనసమితి అభిప్రాయపడుతుంది అన్నారు.జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% అమలుకై ఆర్డినేన్స్ తెచ్చినందుకు సీఎం కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ సార్ నాడు చెప్పినట్టుగానే ఈరోజు అమలు మొదలైందని మేం భావిస్తున్నామని అన్నారు.గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. జిల్లా నాయకులు భట్టు రాజేందర్ మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసోపేతమైనది.ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుంది.ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుందన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం



**కొమురవెల్లిఅక్షితన్యూస్:**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోసాన్ పల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రంఇవ్వడంజరిగింది.గ్రామంలోని వీధిలైట్లు సరిగా వెలగడం లేదని దోమల మందు పిచికారి చేయాలని మంచి నీటి ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కల బెదడా ఎక్కువ ఉన్నది.వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని మరియు మెయిన్ రోడ్డు పక్కకు డ్రైనేజీ లేనందున వర్షపు నీరు ఇండ్ల కు పోకుండా సైడ్ కాలువ తీయాలని సూచించారు.సీసీ కెమెరాలు మైకులు సరిగా పనిచేయడం లేదని వీటిని తొందరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బక్కెల్లి బాలకిషన్,శాఖ కార్యదర్శి సోక్కం ప్రశాంత్ బాబు, పూసకొండ స్వామి, పుట్ట కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగాఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

**కొమురవెల్లి అక్షితన్యూస్:**

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. వారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోనికి రావాలని మల్లికార్జున స్వామిని వేడుకోవడం జరిగింది. స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకి అందించడం జరిగింది. జనగామ ఎమ్మెల్యే



పల్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రసులాబాద్ సర్పంచ్ పచ్చిమడ్లస్వామిగౌడ్, కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షుడు బూరుగు స్వామి గౌడ్,కుడికల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ క్యాబినెట్ ఆమోదం

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసింది అని తెలిపారు.ఫిబ్రవరి 4.2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4న కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కెబినెట్ నిర్ణయంతీసుకుందనిఅన్నారు.పలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి అని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించిందిఅని అన్నారు. కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డీకి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులకు బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక సంస్థల 42% శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు.



# ఎమ్మార్వోకి ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా,పాలకవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 445 మరియు 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీహాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా ఎమ్మార్వో కి పాలకవీడు మండల ఎంఆర్ పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది. అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రంలో విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పాలకవీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ,కోఇంచార్జీ పోతుగంటి మధు మాదిగ, పాలకవీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ,మాతంగి ఏసురత్నం మాదిగ,కొత్తపల్లి సుందరయ్య మాదిగ,నిమ్మాది సుందరయ్య మాదిగ,మాతంగి సోమయ్య మాదిగ,నిమ్మాది కొండలు మాదిగ,గుబ్బపల్లి సైదులు మాదిగ,బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది

## -రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు జరిగే సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు, అక్షిత ప్రతినిధి : ఆత్మకూర్ (ఎం)**

ఆత్మకూర్ (ఎం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల ముద్దుబిడ్డ , బీసీలకు అన్ని విధాల స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట ఇచ్చి క్యాబినెట్ మీటింగ్ లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఆమోదించి మాట నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని అన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ చేసి తెలంగాణ బీసీలకు పెద్దపీట వేశాము అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు బిసి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్‌తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ఎలా సాధ్యం అవుతాయో చెప్పాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రశ్నించారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని అన్నారు. ఆర్డినెన్స్ ప్రకారంగా రిజర్వేషన్ల పరిమితి 50 శాతం కంటే ఎక్కువగా ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా అలాగే గతంలో లాగా అనేక న్యాయపరమైన చిక్కులు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది కాబట్టి రిజర్వేషన్ల సాధనకి ఆర్డినెన్స్ పరిష్కార మార్గం కాదన్నారు. బీసీలకి 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులో అనేక లోపాలు ఉండటమే కాదు రిజర్వేషన్లను సాధించే బలమైన కారణాలను బిల్లులో ప్రభుత్వం పొందుపరచలేకపోవటం వలన రిజర్వేషన్లు సాధించటం అంత తేలికైన విషయం కాదు అని అభిప్రాయపడినారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ ధారబోయిన సతీష్ నూతన కంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా వన మహోత్సవం

## -మొక్కలు నాటిన చిట్టి చేతులు
## -ఆకట్టుకున్న వన మహోత్సవ అవగాహన ర్యాలీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పాఠశాల మైదానంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను నాటారు.తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు ఆయుర్వేదం మొక్కలు భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు. తొలుత పలు డివిజన్లో నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. చేతిలో పలు రకాల సందేశాలను ఇచ్చే ఫ్ల కార్డులను చేత పూని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. వన సంరక్షణ మన సంరక్షణ నేచర్ కన్స్ట్రక్ట్ టీచెస్ యూ టు గ్రో వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు వనాలు ఉంటేనే జనాలకు భవిష్యత్తు తదితర నినాదాలు ఉన్న ఫ్ల కార్డులతో ర్యాలీ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమి మీద బ్రతికే మానవులతోపాటు అన్ని జీవులు ప్రాణ వాయువుతోనే జీవనం కొనసాగిస్తున్నాయని ఆ ప్రాణవాయువును మనకు చెట్ల ద్వారానే వస్తున్నదని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు అయ్యేంతవరకు సంరక్షించాలని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు తమ పుట్టినరోజున తప్పనిసరిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ వన మహోత్సవాన్ని నిర్వహించి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి పండుగ వేడుకల్లో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గురుపౌర్ణమి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవీంద్ర ముదిరాజ్ , స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలోని సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ . ఈ సందర్భంగా గురు పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరికి ఆ సాయిబాబా ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని కొండపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. ఈ గురుపౌర్ణమి పండుగ వేడుకల్లో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా మాజీ కార్పొరేటర్ రవీంద్ర ముదిరాజ్ , సీనియర్ నాయకులు శుద్ధపల్లి విజయ కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, కొల్లూరి, మధు ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, అజయ్, సత్యేందర్ సింగ్ సంతోష్ కుమార్, రాజేష్ యాదవ్, మురళి మోహన్, రాజేష్ యాదవ్, కచ్చావా దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకటి శ్రీహరి కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య సంపద, క్రీడా యోజన సేవ మంత్రి వాకటి శ్రీహరినీ రాయపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోజన ఉపాధ్యక్షులు సిద్దం శశికాంత్ రాయపోల్ మండల యూత్ అధ్యక్షులు కొంగరి దయాకర్ మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి వీర రెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు పాపని ఆంజనేయులు అనిల్ గౌడ్ రమేష్ యాదవ్ గుంటి నర్సింలు జానీ గౌడ్ లక్ష్మారెడ్డి నరేష్ దుర్గాప్రసాద్ మాసంపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

